# పొగమంచులో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 26 : పొగమంచు కారణంగా రోడ్డు కనిపించకపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయి. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాన్నారు జిల్లా ఎస్పీ డాక్టర్ జి వినీత్.

హెడ్‌లైట్‌లను తక్కువ బీం పై సెట్ చేయండి. దృశ్యమానత చాలా తక్కువగా ఉన్నప్పుడు పొగమంచులో డ్రైవింగ్ చేయడం చాలా కష్టం.తక్కువ బీమ్‌లో హెడ్‌లైట్‌లను అమర్చడం దీనికి సహాయపడుతుంది. హై-బీమ్‌పై హెడ్‌లైట్‌లను ఉపయోగించడం మంచిది కాదు.ఎందుకంటే పొగమంచు వాస్తవానికి ఈ కాంతిని తిరిగి ప్రతిబింబిస్తుంది.ఇది డ్రైవర్ దృష్టికి ఆటంకం కలిగిస్తుంది.విజిబిలిటీ 100 మీటర్ల కంటే తక్కువగా ఉంటే,కారు ఫాగ్ ల్యాంప్‌లను ఆన్ చేయడం మంచిది.

మీ వేగాన్ని తగ్గించుకోండి.విజిబిలిటీ చాలా తక్కువగా ఉన్నప్పుడు మీ పరిసరాలను అంచనా వేయడం కష్టంగా ఉంటుంది.మీరు వేగంగా ప్రయాణిస్తున్నట్లయితే రహదారి పరిస్థితులు వెంటనే అర్థం కాకపోవచ్చు.సహేతుకమైన వేగంతో డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు మరియు ట్రాఫిక్ నకు ప్రతిస్పందించడానికి,అవసరమైతే సమయానికి వాహనాన్ని ఆపివేయడానికి మిమ్మల్ని మెరుగ్గా సన్నద్ధం చేస్తుంది.ఏది ఏమైనప్పటికీ, దృశ్యమానత పరిమితిని మించి నడిపితే ఎదురుగా ఎవరైనా ఉన్నారో లేదో నిర్ధారించడం అసాధ్యం మరియు దీనిని పరిగణించకపోవడం ఘర్షణలకు దారితీయవచ్చు.

కనిపించని ట్రాఫిక్‌ని వినికిడి ద్వారా గ్రహించే ప్రయత్నం చేయండి. పొగమంచు వాతావరణంలో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు చెవులు గొప్ప ఆస్తిగా ఉంటాయి.దట్టమైన పొగమంచు సమయంలో మీ దృశ్యమానత దెబ్బతినవచ్చు,టైర్లు మరియు హారన్ల శబ్దాలు కనిపించని వాహనాల నుండి దూరాన్ని అంచనా



వేయడంలో మీకు సహాయపడతాయి.కాబట్టి పొగమంచులో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మీ వాహనంలో సంగీతాన్ని నిలిపివేయండి మరియు రహదారి శబ్దాలను వినండి.

మీ లేన్ లోనే డ్రైవింగ్ చేయండి.పొగమంచు ద్వారా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తక్కువ దృశ్యమానతతో,ఎవరైనా లేన్‌లను ఎప్పుడు మారుస్తున్నారో గుర్తించడం చాలా కష్టం.అంటే ఇతర డ్రైవర్లు తరచుగా ఆశ్చర్యానికి గురవుతారు.ఇది ప్రమాదాలకు దారితీయవచ్చు. రహదారి యొక్క ఒక భాగంపై దృష్టి కేంద్రీకరించడం మరియు నిర్దిష్ట లేన్‌కు కట్టుబడి ఉండటం మంచిది.

మీ సిగ్నల్స్ ను ఉపయోగించండి. పొగమంచుతో కూడిన రహదారిపై ఇతర డ్రైవర్లకు మీ ఉద్దేశ్యాలను సిగ్నల్స్ ద్వారా సూచించడం చాలా ముఖ్యం.మలుపు తిరిగేటప్పుడు,కొంత సమయం వెనుక వాహనాలు నెమ్మదిగా వెళ్లేలా కనీసం పది సెకన్ల పాటు సిగ్నల్స్ ఉపయోగించి సూచన ఇవ్వడం మంచిది.

మీ విండోలను స్పష్టంగా ఉంచడానికి ప్రయత్నించండి.మీ దృష్టిని వీలైనంత స్పష్టంగా ఉంచడానికి ప్రయత్నించండి.మీ దృష్టికి ఎలాంటి అడ్డంకులు లేవని నిర్ధారించుకోవడానికి మీ విండ్‌స్క్రీన్‌ను లోపల మరియు వెలుపల శుభ్రం చేయండి.

మీ వాహనంలో హీటర్ ఆన్ చేయండి.బయట పొగమంచు తరచుగా వాహనం లోపలి భాగంలో ఘనీభవనానికి కారణమవుతుంది.మన దృష్టికి మరింత ఆటంకం కలిగిస్తుంది. హీటర్‌ను ఆన్ చేయడం ద్వారా దీన్ని సులభంగా క్లియర్ చేయవచ్చు. ఓవర్ టేక్ చేయవద్దు.పొగమంచు ఉన్న సమయంలో డ్రైవింగ్‌లో సహనం చాలా కీలకం.ఓవర్‌టేక్ చేయడానికి మీరు చేసే ప్రయత్నాలు ముందు ఉన్న డ్రైవర్ దృష్టిని మరల్చవచ్చు. ఆకాస్మాత్తుగా వారి వేగాన్ని తగ్గించుకోవడానికి వీలు కాకపోవచ్చు.ప్రమాదం జరగడానికి దారి తీయొచ్చు.

వాహనాల మధ్య కనీస దూరం పాటించండి.మీకు మరియు ముందున్న వాహనానికి మధ్య సరైన స్థలాన్ని ఉంచడం చాలా మంచి ఆలోచన.ఇది ప్రతిస్పందించడానికి,వేగాన్ని తగ్గించడానికి మరియు అవసరమైనప్పుడు ఆపడానికి తగినంత సమయాన్ని ఇస్తుంది. వాహనాలు ఒకదానికొకటి చాలా దగ్గరగా అనుసరిస్తున్నప్పుడు మరియు విషయాలు తప్పుగా ప్రారంభమైనప్పుడు ప్రతిస్పందించలేనప్పుడు పైల్-అప్‌లు తరచుగా సంభవిస్తాయి.

రహదారిపై మీ దృష్టిని కేంద్రీకరించండి.పొగమంచులో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే అప్రమత్తంగా ఉండటం మరియు మీ కళ్ళను రహదారిపై ఉంచడం.ఏదైనా తప్పు జరగడానికి ఒక స్ప్లిట్ సెకను పడుతుంది. ట్రాఫిక్ మరియు వాతావరణ పరిస్థితులపై దృష్టి పెట్టడం ప్రతి ఒక్క డ్రైవర్ బాధ్యత.

# అధికారులు క్షేత్రస్థాయిలో కార్యక్రమాన్ని అమలు చేయాలి

## రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు.

కామారెడ్డి బ్యూరో నిజామాబాద్ డిసెంబర్ 26(వాయిస్ టుడే)బీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజా పాలన అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేస్తూ, ఆరు గ్యారంటీల అమలులో భాగంగా క్షేత్రస్థాయిలో దరఖాస్తుల స్వీకరణకై ప్రభుత్వం ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు 8 పని దినాలలో అమలు చేయనున్న ప్రజా పాలన కార్యక్రమంపై నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఉమ్మడి జిల్లాల అధికారులతో జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు జిల్లాల కార్యక్రమం షెడ్యూల్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ దశాబ్దాల పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది తమ సమస్యలు పరిష్కారం అవుతాయని, కష్టాలు తీరుతాయని ఆశతో ఉన్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలను తీర్చి, బడుగు, బలహీన వర్గాల ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని రూపొందించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించిందన్నారు. అధికారులు ఏదో మొక్కుబడిగా కాకుండా జవాబుదారీతనంతో అత్యంత పారదర్శంకంగా క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని హితవు పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం దరఖాస్తు నమోనాను ఆవిష్కరిస్తారని, అట్టి దరఖాస్తు ఫారాలను అన్ని గ్రామాలకు అందరికి కాబ్యమయ్యే రీతిలో చేరవేస్తామన్నారు.ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించి, ఆ



వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ పేదవాడికి తప్పనిసరి న్యాయం జరగాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు. ఆరు గ్యారంటీలకు సంబంధించి అర్హులైన ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా చూడాలని, ప్రజాపాలన కార్యక్రమం గురించి ఆయా గ్రామాలు, మునిసిపల్ వార్డులలో ముందస్తుగా విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ప్రజలందరికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అవగాహన కల్పించేలా ప్రజాప్రతినిధులు, మీడియా, సోషల్ మీడియాలో యువత కూడా తమవంతు చొరవ చూపాలన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఒక కుటుంభం నుంచి అర్హులైన పఫకాలకు ఒకే దరఖాస్తు చేయాలని, దరఖారుల భారతిలో వారికి సహకరించాలన్నారు ఎటువంటి ఫిర్యాదులు, అవకతవకలకు తావు లేకుండా ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సంపూర్ణ సమాచారాన్ని సేకరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని, తద్వారా అర్హులకు సంక్షేమ ఫలాలు అందుతాయని మంత్రి జూపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలు, యువత ఇలా అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో తొక్కిసలాటలు, రద్దీ వంటి వాటికి ఆస్కారం లేకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ కూడా సంపూర్ణ భాగస్వామ్యం అయి, ప్రజా పాలన కార్యక్రమాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సానుకూల దృక్పథంతో, ప్రజలను సంతృప్తిపరిచే రీతిలో ఈ కార్యక్రమం కొనసాగాలన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని 526 గ్రామ పంచాయితీలు, మూడు మున్సిపాలిటీలలోని 80 వార్డులలో ఉదయం, మధ్యాన్నం రెండు షిఫ్టులో రోజు రెండు గ్రామాలలో దరఖాస్తులు స్వీకరించేల బృందాలను ఏర్పాటు చేసి షెడ్యూల్ రూపొందించామని అదనపు కలెక్టర్ మను చౌదరి మంత్రికి వివరించారు.

. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు కేఆర్.సురేష్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, నిజామాబాద్ జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, నిజామాబాద్ నగర మేయర్ నీతూ కిరణ్, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ, వెంకట రమణా రెడ్డి, కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ, నిజామాబాద్ అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, నిజామాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఉభయ జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# పాలనలో షెడ్యూలు తయారు చేయాలి : జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 26 : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించుటకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు.

మంగళవారం ఖమ్మం ఐడిఓసి కార్యాలయంలో డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ, వార్డు సభల నిర్వహణపై పంచాయతీ రాజ్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపిడివోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని చెప్పారు.

ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాల్టీలలో టీములు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. 27వ తేదీ వరకు అన్ని గృహాలకు ప్రజాపాలన దరఖాస్తులు అందచేయాలని చెప్పారు. లబ్ధిదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దరఖాస్తు నింపుటకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు. కౌంటర్లలో మహిళలకు, వయోవృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రజలకు పరిపాలన చేరువ చేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా నిర్వహించాలని చెప్పారు.

డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు31, జనవరి 1 ప్రభుత్వ సెలవులు మినహాయించి అన్ని కార్యాలయ పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో తహసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున ఉదయం 8 నుంచి 12 గంటల వరకు , మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షిఫ్టుల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు




స్వీకరించాలని అన్నారు. ప్రజాపాలన సభలలో పాల్గొనే సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.

మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి దరఖాస్తులు ఒకరోజు ముందుగానే అందచేయాలని, గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని నిరక్షరాస్యులకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక, మెప్మా సంఘాల సహకారాన్ని తీసుకోవాలని చెప్పారు.

గ్రామసభల నిర్వహణకు సంబంధించి ముందస్తు తయారు చేసిన షెడ్యూలు ప్రకారం సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని చెప్పారు. ప్రజాపాలన నిర్వహణపై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపల్ వార్డులో ప్రజా పాలన సభ ఎప్పుడు నిర్వహిస్తున్నామనేది ప్రజలకు ముందస్తుగా తెలియజేసేందుకు టామ్ టామ్ లు వేయించాలని చెప్పారు.

ప్రజాపాలన సభ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు త్రాగునీరు, కుర్చీలు, అవసరమైన బల్లలు, షామియానాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని చెప్పారు. దరఖాస్తుతో పాటు ఆధార్, రేషన్ కార్డు జత చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం 27వ తేదీన ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు విడుదల చేస్తుందని వెంటనే మండలాలకు పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జెడ్పీ సీఈఓ ను ఆదేశించారు. ప్రతిరోజు ప్రజాపాలన సభలలో తీసుకునే దరఖాస్తులను ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి రసీదు అందించాలని, ప్రజాపాలన సభ నిర్వహణకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని వారిని భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రజాపాలన సభల నిర్వహణకు ఇంచార్జి లను ఏర్పాటు చేయాలని, గ్రామ సభలలో ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలి, కౌంటర్లలో ఎవరు విధులు నిర్వహించాలని మొదలు కొని ప్రతి అంశం ప్రణాళిక బద్ధంగా జరిగేలా చూడాలని చెప్పారు. సిబ్బందికి ముందస్తుగానే విధులు అప్పగిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఎస్పి డాక్టర్ వినీత్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో డిఎస్పి, మున్సిపల్ స్థాయిలో సీఐ, గ్రామస్థాయిలో ఎస్ ఐ బందోబస్తు విధులను పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. దరఖాస్తులు ఇచ్చుటలో కౌంటర్లు వద్ద రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టాలని చెప్పారు.

రద్దీ ఉంటే ముందస్తుగా టోకెన్లు జారీ చేయాలని చెప్పారు.

వచ్చినటువంటి క్లబ్ జార్లు, క్రమ ఉపాధ్యాయులతో పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని,దరఖాస్తుదారులు ముందస్తుగా దరఖాస్తు ఫారం నింపుకొని గ్రామ సభకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామసభ నిర్వహణపై డప్పు చాటింపు ద్వారా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ప్రజాపాలన గ్రామసభ నిర్వహించే ప్రదేశం, సమయం, వివరాలు ముందస్తుగా ప్రచారం చేయాలని చెప్పారు.

గ్రామసభ నిర్వహణ సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## గురుద్వార్‌లో అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాదు : నగరం లోని నేడు వీర్ బాల్ దివాస్ సందర్భంగా గాజులు పేట్ లోని గురుద్వార్ లో అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ గారు దర్శించుకున్నారు శ్రీ గురు గోవింద్ సింగ్ జీ, సాహిబ్జాదాస్ బాబా జోరావర్ సింగ్ జీ మరియు బాబా ఫతే సింగ్ జీ కుమారులకు వారి అమరవీరుల దినోత్సవం సందర్భంగా వినయపూర్వకమైన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా బీజేపీ అధ్యక్షులు బస్వా లక్ష్మి నరసయ్య మరియు గురుద్వారా సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ గెలుపుతోనే సింగరేణికి సంస్థకు, కార్మికవర్గానికి మనుగడ




భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలిస్తేనే సింగరేణి సంస్థకు, కార్మిక వర్గానికి మనుగడ ఉంటుందని సిపిఐ భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం 99వ వ్యవస్థాపక దినోత్సవ కేక్ కట్ చేసిన అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా మాట్లాడారు. ఇటీవల కాలము వరకు సర్కారు సంఘం పాలన ఫైరవీలతోనే సాగిందని, కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని అన్నారు. కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెట్టడమే సర్కారు సంఘాలు పనిగా పెట్టుకుంటాయని, ఇలాంటి సంఘాలు సంస్థకు, కార్మికుల మనుగడకు ప్రమాదకరమని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో కార్మికుల పక్షం వహించే ఏఐటీయూసీని గెలిపించాలని కోరారు. సబ్బండ వర్గాలకు సిపిఐ జెండా దిక్సూచి అని, సుధీర్ఘపోరాట చరిత్రలో ప్రజలకు, కార్మికులకు, కర్షలకులకు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడే తత్వాన్ని నేర్పింది కమ్యూనిస్టు పార్టీ జెండానేనని మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని అన్నారు. కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టుల సొంతమని అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. చరిత్రగతిని మార్చే శక్తి కేవలం ఎర్రజెండాకే ఉందని, నాటి అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాల ఉధృతిని పెంచుతామని స్పష్టం చేశారు. ప్రస్తుత పాలకులు మతోన్మాదాన్ని పెంచొపోషిస్తున్నాయని, దేశసంపదను కొల్లగొడుతూ కార్పోరేట్లకు కట్టబెడుతూ దేశాన్ని తిరోగమనంపైపు నెట్టివస్తున్నారని, ఈ పరిస్థితిలో ఈ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకునే భాధ్యతను కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి జిల్లా నాయకులు బందెల నర్సయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వంగా వెంకట్, భూక్య శ్రీనివాస్, ఎ.కె.ఫహీమ్, కె. రత్నకుమారి, రమణమూర్తి, క్రిస్టపర్, సుధాకర్రెడ్డి, గోవిందు, గుత్తుల శ్రీనివాస్, యు.హరీష్, ఖయ్యూమ్, జహీర్, భూపేష్, ఎం.సత్యనారాయణ, ధనలక్ష్మి, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతికి వంగవీటి రంగా కృషి



కోదాడ, డిసెంబర్ 26(వాయిస్ టుడే ప్రతినిధి). బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం పేదల అభ్యున్నతి కొరకు కృషిచేసిన వంగవీటి మోహన్ రంగ ఆశయాలను యువత సాధించాలని కోదాడ పిఎసిఎస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు ఆవుల. రామారావు అన్నారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో రంగ 35వ వర్ధంతి సందర్భంగ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక, కర్షక, అణగారిన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు నిరంతరం పోరాడిన మంచి మనసు ఉన్న నేత వంగవీటి రంగా అని ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా కాపు జాతి ఐక్యత కొరకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. కాపు కులంలో పెద్ద నాయకుడిగా ఎదిగి రాష్ట్ర స్థాయిలో కాపు కులానికి పేరు తెచ్చారని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొట్ట. విజయ, కిరణ్, జాబిశెట్టి. చంద్రమౌళి,బోర్ర. మధు, పాపిశెట్టి. సత్యం, పోశం.కొండలు, బొర్ర.చంద్రమౌళి,పొట్ట. జగన్మోహన్ రావు,జాబిశెట్టి. నాగ ప్రసాద్,జాబిశెట్టి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.